

**ఆశీర్వదించండి**

**అభివృద్ధి చేసి చూపిస్తా**

2




# మనం

## రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

శుక్రవారం | 17 | నవంబర్ | 2023 | పేజీలు : 5




2

## తెలంగాణ ప్రభుత్వం యువత పక్షపాతి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

- బీజేపీకి బాయ్ బాయ్ చెప్పిన యువ మోర్చా నేతలు
- గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

# ఎల్బీనగర్ అభివృద్ధే నా లక్ష్యం

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16, మనం న్యూస్ :**

ఎల్‌బినగర్ నియోజకవర్గంలో ఎన్నికల శంకరావం ప్రారంభంలో భాగంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హస్తిన పురం డివిజన్ జనార్ధన్ రెడ్డి నగర్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి నగర్, భూపేష్ గుప్తా నగర్, ఆదర్శనగర్ నగర్, వాంబే కాలనీ, నందనవనం, ఇంద్రసేనారెడ్డి నగర్, దేవి నగర్ నందు ఇంటి ఇంటికి తిరుగుతూ పాదయాత్ర చేశారు. దానిలో బాగంగా సుధీర్ రెడ్డి ప్రచారానికి జనం నీరాజనాలు పలికారు. అడుగడుగునా డప్పు చప్పుళ్లు, ఆటలు, పూలవర్షంతో ఆదరిస్తూ, మహిళలు మంగళ హారతులు పట్టి, నుదుటన కుంకుమ తిలకం దిద్ది శాలువాలు, పూలమలాలతో ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొన్నిచోట్ల కాలనీ సంఘాలు, అసోసియేషన్లు, బస్తీవాసులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు - మిగతా 2లో..

## ఎమ్మెల్యే అనుచరుల బంధుగా దళితబంధు, బీసీ బంధు పథకాలు

- బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



రంగారెడ్డి బ్యూరో,నవంబర్16 (మనం న్యూస్) : 2018లో నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును కేసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఈసారి ఓడించి ప్రజా స్వామ్యాన్ని గెలిపించడానికి ఎల్బీనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. గురువారం ఆయన కొత్తపేట కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్‌తో కలసి డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా సామ రంగా రెడ్డి మాట్లాడుతూ.. 2018లో కేసీఆర్ను వ్యతిరేకించి సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే,అధికార పార్టీకి అమ్ముడు పోయి తాము ఇచ్చిన తీర్పును అపహాస్యం చెయ్యడమే కాకుండా, తమ ఆకాంక్షలను అధికార - మిగతా 2లో..

## బిఎన్ రెడ్డినగర్‌లో ఆత్మీయ సమ్మేళనం



- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌కి పెరుగుతున్న ప్రజాధరణ

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16 (మనం న్యూస్) :** హస్తం గుర్తుకు ఓటేద్దాం అవినీతి లేని ఎల్బీ నగర్ కు బాటేద్దాం అనే శీర్షికతో సమావేశం అయిన పలువురు న్యాయవాదులు, రిటైర్డ్ న్యాయమూర్తులు. మరియు వివిధ రంగాల నిపుణులు, ఉద్యోగులు. మధు యాష్కీ గౌడ్ పై జరిగిన అక్రమ సోదాల దాడిని ఖండిస్తున్నామని మేమంతా మీకు న్యాయపరంగా తోడుగా ఉంటామని, అధికారులు నియమిబంధనలు పాటించకుండా అధికార పార్టీ నేతలకు కొమ్ము కాస్తే, సంబంధిత అధికారులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ నియమాలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ నేను కూడా ఒక న్యాయవాదిని, ఈ గులాబీ వాళ్లకి భయపడే వ్యక్తిని కాదన్నారు. నన్ను గుండెల్లో పెట్టుకున్న నా ఎల్బీనగర్ గడ్డ ప్రజల మద్దతు నా వైపు ఉంది. మీరెన్ని - మిగతా 2లో..

## మాజీ హోంమంత్రితో మధుయాష్కి గౌడ్ భేటి



రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16 (మనం న్యూస్) : మాజీ హోం శాఖ మంత్రి దేవేందర్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ తుక్కుగూడా లోని ఆయన నివాసంలో దేవేందర్ గౌడ్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గ పరిస్థితిలపై దేవేందర్ గౌడ్ ఆరా తీశారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్న లక్ష్మారెడ్డి

**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 16 (మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గ ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న లక్ష్మారెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆర్కే పురం డివిజన్, వాసవి కాలనీ లోని ఆధ్యాత్మిక కేంద్రంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ అభ్యర్థి కిచ్చేన్న లక్ష్మా రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేసి తీరుతామని అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చిన ప్రకారమే ఇచ్చి మాట నిలబెట్టుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి, టి పిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత, డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ కార్పొరేటర్ అభ్యర్థి పున్న నిర్మల గణేష్ నేత, మ్యాడం సుధాకర్ గుప్తా, వాసవి కాలనీ ప్రధాన కార్యదర్శి అయిత అంజయ్య, గంప జగన్, దామోదర్ గుప్తా(సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు), మాలే అనిల్, డాక్టర్ రాం కిషన్, శుభాకార్, కృష్ణ మూర్తి, రమణయ్య, దండు ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం యువత పక్షపాతి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 16 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం యువత పక్షపాతి అని మహేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కే పురం డివిజన్ ఎన్ టి ఆర్ నగర్ ఫేస్ 1 కు చెందిన బీజేపీ,యువ మోర్చా నేతలు మహేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ,యువ నేత కార్తీక్ రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి గులాబీ కండువాలు కప్పి సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ యువజన సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అన్నారు.దేశంలో ఏ పార్టీకి లేనంత యువ సైనికుల శక్తి బిఆర్ఎస్ కు ఉంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1లక్ష 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది అని తెలిపారు.మరో 70 వేల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉంది అని అన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం 9 ఏళ్లలో 18 కోట్ల ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు ఇచ్చింది సున్నా అని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం దేశంలో ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేస్తుంది అని నేడు దేశంలో 45 ఏళ్లలో లేనంత నిరుద్యోగం పెరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాజిద్ , డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిల రెడ్డి ,మురళీధర్ రెడ్డి ,అబ్దుల్ రహీం, బిఆర్ఎస్ లో చేరిన వారిలో సతీష్ , నరేష్ , దినేష్ , కిట్టు గౌడ్, విష్ణు ,అర్జున్ ,నితిన్ లు ఉన్నారు.

## బిఎన్ రెడ్డినగర్‌లో ఆత్మీయ సమ్మేళనం

(మొదటిపేజీ తరువాయి)

కుట్రలు చేసినా, ప్రచారానికి అడ్డుపడ్డ రేపు ఎమ్మెల్యేగా గెలవడం తథ్యం. నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మొట్టమొదటి ప్రాధాన్యత మురికి కాలువల నిర్వహణ, చెరువుల కబ్జాలతో వరదలుస్తున్నాయి. కళ్ళు మూసుకున్న చెరువుల నుండి కంపు వాసన కొడుతుంది కాని కళ్ళ ముందు అభివృద్ధి అంటున్నారు. ప్రజలు నీ మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరు. మార్పు కోరుకుంటున్నారు, మధన్న రావాలంటున్నరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాద్రి, అడ్వకేట్ కరణ్, వెంకటేష్ యాదవ్,సుధాకర్ గౌడ్, నిరంజన్, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ అభివృద్ధే నా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు వచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు.మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మేనిఫెస్టో చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి అని తెలిపారు.మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకొనివెళ్తా అని తెలిపారు.అలాగే బి.సి, ఎస్.సి, ఎస్.టి, మహిళలు, మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని తెలిపారు.ఇతర రాష్ట్రాలు సైతం తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయి అని తెలిపారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ వేల కోట్ల రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.మరికొన్నీ సమస్యలు ఉన్నాయి.వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు.ఎల్బీనగర్ చౌరస్తా అని ఫ్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు.ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో భాగంగా చాలా వరకు పనులు తుదిదశకు చేరుకోవడం జరిగింది అని తెలిపారు.దాదాపు అన్ని ప్లైఓవర్లు,అండర్ పాస్ పనులు పూర్తి కావడం జరిగింది.ఎల్.బి.నగర్ జంక్షన్ వద్ద కుడి,ఎడమ ఫ్లై ఓవర్లు,అండర్ పాసులు,నాగోల్ జంక్షన్ ఫ్లై ఓవర్,కామేనిని జంక్షన్ వద్ద రేండు వైపులా ఫ్లై ఓవర్లు,చింతలకుంట జంక్షన్ వద్దే అండర్ పాస్,బైరమల్ గూడ(ఆలేఖ్య టవర్స్) జంక్షన్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించడం జరిగింది.ప్రస్తుతం ఆలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతేన స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు గతంలో ప్రారంభం కావడం జరిగింది.ఇట్టి పనులు పూర్తి అయ్యాక ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు.రాబోయే రోజుల్లో మెట్రో రైలును హాయత్ నగర్ వరకు తీసికొనిపోవడానికి నా వంతు కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే నాగోల్ దగ్గర నూతన సైకిల్ ట్రాక్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం జరిగింది అని తెలిపారు.కరోన సమయంలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం వల్లే రోడ్డు వెడల్పు పనులు,ఫ్లై ఓవర్ పనులు వేగవంతంగా చేయడం జరిగిందని తెలిపారు.అట్టి పనుల్లో కొన్ని ఆటంకాలు రావడం జరిగింది. అయిన కూడా మేము భయపడకుండా వారిని ప్రేమతో ఒప్పించి రోడ్డు వెడల్పు పనులు చేయడం జరిగిందని తెలిపారు.అప్పుడు అలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఇప్పుడు మీరు అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నారు అని తెలిపారు.అలాగే ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి 58,59 జీ.ఓ.తీసుకొనిరావడం జరిగింది అని తెలిపారు. ఎన్నో ఏండ్లుగా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న వారికి 118 జీ.ఓ. తెచ్చి వారికి ఊరట కలిగించడం జరిగింది అని తెలిపారు. అలాగే కొత్తపేట ఫ్రూట్ మార్కెట్ స్థలంలో 1200 కోట్ల రూపాయల వ్యయంతో 1000 పడకలతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే బస్తి దవాఖానలు ఎర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. నాగోల్ ఫతుళ్ళ గూడ వద్ద అంతర్జాతీయ స్థాయిలో స్మశానవాటిక నిర్మించడం జరిగింది అని తెలిపారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు.మరోమారు కేసీఆర్ గారి ప్రభుత్వం ఎర్పడుతుంది అని తెలిపారు.కావున కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.అలాగే వరదలప్పుడు రాని నాయకుడు ఇప్పుడు వరసలతో వస్తున్నాడు జాగ్రత్త.కష్టాల్లో గుర్తురాని వరసలు ఎన్నికల్లో గుర్తు వస్తున్నాయా అని ఎద్దేవా చేశారు.కనీసం ఏ కాలనీ ఎక్కడ ఉందో కూడా తెలియని నాయకులు అభివృద్ధి చేస్తామని ముందుకు వస్తున్నారు. ముందు ఏ గల్లీ ఎక్కడ ఉందో తెలుసుకోవాలని సూచించారు. నియోజకవర్గం మీద అవగాహన లేని వ్యక్తి ఏమి అభివృద్ధి చేస్తాడని అన్నారు. అలాగే రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంటి మీదకు పోలీసులు తనిఖీలకు వచ్చినప్పుడు వారికి సహకరించకుండా వారిని తిడుతూ,ఓటమి భయంతో ఇట్టి సోదాలు సుధీర్ రెడ్డి గారు చేయించాడు అని చెప్పడం వారి యొక్క దివాలుకోరు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు.తనిఖీలకు పోలీసులు వెంట ఎలక్షన్ స్క్వాడ్ వస్తుంది అన్న విషయం కూడా తెలియని నాయకులు వీరు.గతంలో నా యొక్క కారు మూడు, నాలుగు సార్లు తనిఖీలు చేసినప్పుడు వారికి హుందాగా సహకారాన్ని అందించడం జరిగింది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేసే లుచ్ఛా రాజకీయాలకు ఇదే నిదర్శనం అని తెలిపారు.వారికి ఓటమి భయం చుట్టుకొని, కావాలని మాపై నిందలు వేస్తున్నారు అని అన్నారు.అలాగే మా పేరు పోలిఉన్న వ్యక్తితో నామినేషన్ వేయించడం జరిగింది.ఇది వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. ఏది ఏమి అయిన నియోజకవర్గ పరిధిలోని ప్రతి గల్లీ గల్లీ నాకు తెలుసు.

ఇట్టి నియోజకవర్గ ప్రజలకు ఇంకా ఏమి అభివృద్ధి పనులు చేయాలో ముందే పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం మీద పట్టు లేని నాయకుల మాటలు నమ్మవద్దని తెలిపారు. కావున కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షులు సత్యం చారి, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,ఉదయ్ రెడ్డి,శివారెడ్డి,పళ్ళం శ్రీనివాస్, అనిత మరియు డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు, యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, వివిధ విభాగాల కమిటీ సభ్యులు, పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనుచరుల బంధుగా దళితబంధు, బీసీ బంధు పథకాలు

(మొదటిపేజీ తరువాయి)

పార్టీకి తాకట్టు పెట్టాడనే ఆవేదన, ఆక్రోశం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ఉందన్నారు. తనపై ఉన్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే సుధీర్‌రెడ్డి అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. 2018లో తన బొమ్మతో 100 మంది టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారన్న సీఎం కేసీఆర్, ఈ ఎన్నికల్లో 100 ఓట్లకు ఒకరిని ఇన్చార్జిగా నియమించడమంటేనే ఓటమిని అంగీకరించినట్లన్నారు. సీఎం కేసీఆర్, గెలిచిన తర్వాత అధికార పార్టీకి అమ్ముడు పోయిన ఎమ్మెల్యే సుధీర్రెడ్డి ఎన్ని గిమ్మిక్కులు చేసినా ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు బీజేపీని అఖండ మెజారిటీతో గెలిపిస్తారన్నారు. ఎల్బీనగర్లో కేసీఆర్ అభ్యర్థులు గతంలో ఎప్పుడు గెలవలేదని, ఇప్పుడు కూడా గెలిచే ప్రసక్తే లేదన్నారు. ఫ్లైఓవర్లను చూపించి అభివృద్ధి అంటున్న సుధీర్రెడ్డి, కనీస రోడ్లు, డ్రైనేజి సౌకర్యం లేని కాలనీల గురించి ఏం సమాధానం చెబుతాడని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. ఆర్భాటంగా ప్రారంభించిన బీసీబంధును మధ్యలోనే నిలిపివేశారన్నారు. బీసీబంధు అనేది నిరంతర ప్రక్రియ అని చెబుతూ, మొదటి విడతలో కేవలం తమ అనుచరులకే ఇచ్చిన సుధీర్రెడ్డి, అర్హులైన మిగతా వారికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో దళితబంధు, బీసీబంధు వంటి పథకాలన్నీ ఎమ్మెల్యే అనుచరుల బంధుగా మారాయన్నారు. ఈ బంధులతో చివరకు సుధీర్రెడ్డి దుకాణం బందు కావడం ఖాయమన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదంతో తల్లడిల్లిన దేశ ప్రజలు నరేంద్రమోడి ప్రధాని అయినప్పటి నుంచి ప్రశాంతంగా ఉంటున్నారనే విషయం ప్రతీ భారతీయుడికి తెలుసునన్నారు. ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి వంటి వాటిని దరికి రానీయకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలంటే తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలన్నారు.

### రౌడీ రాజ్యానికి కాలం చెల్లింది పవన్‌కుమార్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో రౌడీ రాజ్యానికి కాలం చెల్లిందని, ప్రజాస్వామ్య ఎల్బీనగర్ కోసం బీజేపీని అధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్కుమార్ అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా నిత్యం అందుబాటులో ఉండే సామ రంగారెడ్డి ఖచ్చితంగా విజయం సాధించి, అసెంబ్లీలో అడుగు పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ, శివశంకర్ కాలనీ, శ్రీశంకర్ కాలనీ, శివగంగ కాలనీ అధ్యక్షులు పెంటారెడ్డి, యోగేందర్‌రెడ్డి, శివచారి, కిరణ్గౌడ్, అంబాల మల్లేష్, రమేష్‌చారి, భీమ్రాజ్, నాయకులు మంచి రాజేష్, సుందర్ నారాయణ, ఉపేందర్‌సింగ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16 (మనం న్యూస్) :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం,2500 ఫించన్, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వజీర్ ప్రకాష్, సుజాత రెడ్డి, గజ్జి శ్రీనివాస్ హ,గజ్జి భాస్కర్, ప్రవీణ్, షేక్ పర్వేజ్, సామ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాజేంద్రనగర్ బిజెపి నాయకులు



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16 మనం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మైలార్దేవ్ పల్లి డివిజన్ లక్మి గూడ పలు కాలనీలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, అడికె జనార్ధన్, బీజేవైఎం ప్రెసిడెంట్ గోద పాండు యాదవ్. భాజపా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పాలనతో ప్రజాస్వామ్యానికి జబ్బు చేసింది

- ఓటుతో నయం చేయాలి:మధుయాష్కి గౌడ్



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16 (మనం న్యూస్) :** చైతన్యపురి డివిజన్లో యోగా శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ అవినాష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతు మన ఆరోగ్యం ఎంత ముఖ్యమో మన నియోజకవర్గం ఆరోగ్యంగా ఉండటం అంతే ముఖ్యం. మన దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి జబ్బు చేసింది. దానికి ఓటు అనే మాత్రలు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు.

# ఎల్బీనగర్ బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16 (మనం న్యూస్) :** వై.ఎస్.ఆర్.టి.పీ. ఎల్.బి.నగర్ నియోజకవర్గ సమన్వయకర్త మామిడి.రామచందర్ మరియు వారి యొక్క బృందం ఎల్బీనగర్ భారాస పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో భారాస పార్టీలో చేరడం జరిగింది.వారికి సుధీర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఈ సందర్భంగా మామిడి రామచందర్ మాట్లాడుతూ సుధీర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి,సంక్షేమ పథకాలు మరియు వారి యొక్క ఆశయాలు నచ్చి ఇట్టి పార్టీలో చేరడం జరిగింది అని తెలిపారు.ఇట్టి నియోజకవర్గం మీద బాగా పట్టు ఉన్న నాయకులు సుధీర్ రెడ్డి అని తెలిపారు.ఇంకా అభివృద్ధి చేయాలి అంటే సుధీర్ రెడ్డి తో సాధ్యం అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రస్తుతం కాంగ్రెసు పార్టీ నుంచి ఎల్.బి.నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి పెద్ద 420 అని తెలిపారు.దొంగ వీసాలు, డాక్యుమెంట్లు తయారుచేసి అమాయక ప్రజలను మోసం చేశారని తెలిపారు. వారి యొక్క సొంత పార్టీ నాయకులే వారి మీద విరుచుకుపడడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే గత కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అమలు కానీ హామీలు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారు అని తెలిపారు.అలాంటి పార్టీలను నమ్మొవొద్దు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి రాజ్యానికి ఓటు వేసినట్టే అని తెలిపారు. కాంగ్రెసు పార్టీకి అవకాశం ఇస్తే ప్రజలకు కరెంటు కష్టాలు వస్తాయని, కరెంటు ఎప్పుడు ఉంటుందో, పోతుందో లేని పరిస్థితి వస్తుందని అన్నారు. మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు



నిరంతరం ఇచ్చే 24 గంటల కరెంటు ఇవ్వడం జరుగుతుంది.కావున రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ గారి ప్రభుత్వం తప్పకుండా ఎర్పడుతుంది అని, ఇక్కడ సుధీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రామవత్ రవి,భారత్ కుమార్, వెంకటేష్, యాదగిరి, శ్రీకాంత్ యాదవ్, నాగన్న, రాజు, చెన్నమ్మ, కోమల, కృష్ణ నాయక్,భిక్షపతి, రవీందర్ రెడ్డి, మేడి శ్రీనివాస్, అశోక్, వెంకటేష్, ప్రవీణ్, సాయి కుమార్, సునీల్, మల్లేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం




**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16 (మనం న్యూస్) :** దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ ఒలంపియాడ్‌లో మొదటి పరీక్షల్లో గాయత్రీ నగర్‌లోని శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొని రెండో లెవెల్ పరీక్షలకు ఉత్తీర్ణత సాధించారని శ్రీ చైతన్య గాయత్రి నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. క్యాట్ ఒలంపియాడ్ వారు ఇటీవల ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ పాఠవాలు ప్రదర్శించారని దిల్సుఖ్నగర్ ఏజీఎం సతీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ మారుతున్న విద్యావిధానానికి అనుకూలంగా శ్రీ చైతన్య పాఠశాల వారు క్రమశిక్షణతో కూడిన విద్యా విధానాన్ని అవలంబిస్తున్నారన్నారు అని తెలిపారు. ప్రిన్సిపల్ మాధవి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా విద్యా విధానం ఉన్నదని అన్నారు. ఈ అభినందన సభలో ఆర్ఐ రవీందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ , ప్రిన్సిపల్ మాధవి , డీన్ వెంకటేష్ , ఏవో భాస్కర్ , సి బ్యాచ్ ఇంచార్జ్ శరత్ , ఒలంపియాడ్ ఇన్చార్జి రాకేష్ రెడ్డి, టెన్త్ క్లాస్ ఇన్చార్జ్ హరి ప్రసాద్ పాల్గొని ప్రతిభ సాధించిన విద్యార్థిని విద్యార్థు లను అభినందించారు.

## అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలు అమలు

- బీసీ సెల్ నాయకులు గట్ల రవీంద్ర

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16(మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేసి తీరుతామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు గట్ల రవీంద్ర (హైటెక్ రామ్) అన్నారు.

లక్ష్మీ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ శాసన సభ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డికి మద్దతుగాలో గడప గడపకు కాంగ్రెస్, ఇంటింటికీ ఆరు గ్యారంటీ కార్డ్ హామీలతో లక్ష్మా రెడ్డి సతీమణి విజయలక్ష్మితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టి పిసిసి ప్రతినిధి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు తో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని తెలిపారు. బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతం చేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏవి రావు, ఆనంద్ కుమార్, నిర్మల పాపిరెడ్డి, సుశీల, రవళి, నాగేశ్వరరావు, సందీప్, నాని, నితిన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## సబితమ్మ గెలుపుకై ఇంటింటి ప్రచారం



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 16 (మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గెలుపు పై ఆర్కేపురం డివిజన్‌లోని ద్వారక నగర్‌లో నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ గెలుపు ఖాయమని, మెజార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల వలె పని చేయాలని అన్నారు. ఈ 15 రోజులు అత్యంత కీలకమైన రోజులని ప్రతి ఒక్కరు ప్రచారంలో బాగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారి, లింగ స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్, శ్యామ్ గుప్త, సాజిద్, శ్రీమన్నారాయణ, యాదవ రెడ్డి ,మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓల ద్వారా ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులు

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**వికారాబాద్, నవంబర్16 (మనం ప్రతినిధి) :** బిఎల్ఓల ద్వారా ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులను అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, పోలింగ్ ప్రక్రియ, ఓటర్ స్లిప్పుల పంపిణీ , పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల బరిలో ఉన్న రాజకీయ పార్టీలు, అభ్యర్థుల వెచ్చిస్తున్న ఖర్చులు తదితర అంశాలపై గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 4 నియోజకవర్గాల ఓటర్ జాబితాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. 9,6 0, 376 మందికి సంబంధించిన ఓటర్ స్లిప్పులను సిద్ధం చేసి బూత్ స్థాయి అధి కారుల ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్పు ల్లో ఓటర్ వివరాలతో పాటు పోలింగ్ కేంద్రం లోకేషన్, ఓటు వేసే విధానంపై సమాచారం పొందుపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్ తో పాటు ఓటర్ గైడ్, సి-విజిల్ కరపత్రాన్ని కూడా ప్రతి ఇంటికి అందజే స్తున్నామన్నారు. డబ్బు, మద్యం పంపిణీ లేదా కోడు ఉల్లంఘనకు పాల్పడు తున్నట్లయితే ఫోటో తీసి సి-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి వెళ్లే క్రమంలో ఓటర్ స్లిప్ తో పాటు ప్రభుత్వంచే జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకొని వెళ్లే విధంగా సూచి ంచాలని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాలెట్ పత్రాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలి పారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తాము చేస్తున్న ఖర్చులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా పత్రికల్లో మూడుసార్లు తమపై నమోదైన కేసుల వివరాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయాలని కలెక్టర్ సూచిం చారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఉచితంగా ఓటర్ జాబితాను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇండిపెండెంట్ అభ్య ర్థులు జాబితా ప్రింటింగ్ ఖర్చులను అందించి రిటర్నింగ్ అధికారుల వద్ద ఓటర్ జాబితాలను పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. పిడబ్ల్యుడి, 80 సంవత్సరాల పైబడిన వృద్ధుల నుండి 150 మంది ఓటర్లు ఇంటినుండే ఓటర్ హక్కును విని యోగించుకొనేందుకు వీలుగా నమోదు చేసుకోవడం జరిగిందని అదేవిధంగా 150 మంది వివిధ శాఖల పని చేసే ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం నమోదు చేసుకోవడం జరిగిందని దీనికి సంబంధించి అన్ని చర్యలు తీసుకు న్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్, కొడంగల్ , పరిగి నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ , లింగ్యా నాయక్, విజ య కుమారి, వివిధ విభాగాల నోడల్ అధికారులు కృష్ణన్, మల్లేశం, సుధారాణి, దీపా రెడ్డి, ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ నవీన్ చంద్ర, జడ్పి డిప్యూటీ సీఈవో సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న పట్నం బ్రదర్స్



**కోడంగల్ నవంబర్ 16 మనం న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ ఎన్ని కల ప్రచారంలో భాగంగా కోడంగల్ అసెంబ్లీ బరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్ ఎస్ పార్టీ అభ్య ర్థి,పట్నంనరేందర్ రెడ్డి మరి యు ఆయన సోదరుడు గనులు భూగర్భ వనరుల శాఖ మం త్రి పట్నంమహేందర్ రెడ్డిలు విస్తృతంగా ప్రచారం కొనసాగి స్తున్నారు... కోడంగల్ లో రెండోసారి విజయకేతనం ఎగ రవేయాలనే ధృడ సంక ల్పంతో పట్నంబ్రదర్స్ తమదైన శైలి లో ప్రతిరోజూ పల్లె ప్రజలను పలకరి స్తున్నారు... ఊరూరా ప్రచారం కొనసాగిస్తూ... ప్రభుత్వం అందించిన సంక్షేమ పథ కాలు, సాధించిన ప్రగతి, కోడంగల్ లో ఐదేళ్ల కాలంలో తమ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ, ప్రతిఒక్కరినీ తట్టి పలుకరిస్తూ, ప్రజలను ఆకర్శిస్తున్నారు.. పల్లెపల్లెన ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారు... పల్లె పల్లెలో మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతిస్తున్నారు.... యువ కులు జై నరేందరన్న- జై బిఆర్ ఎస్ అంటూ నినదిస్తున్నా రు...గ్రామాల్లో తిరుగుతూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ఎవరికి ఎలాంటి లబ్ధి జరగా లన్నా, నేను న్నాను, మళ్ళీ నన్ను గెలిపించండి నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానంటు న్నారు. ప్రజలెవ రూ అధైర్య పడవద్దను, అందరికీ అండగా ఉంటానని, భరోసానిస్తూ,, ప్రజల్లోకి వెళ్తున్నారు... కాంగ్రెస్ వాళ్లు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని, రాష్ట్ర ంలో గెలిచేది బిఆర్ ఎస్ అని, ప్రజలంతా బిఆర్ ఎస్ వైపు ఉన్నారనీ, కెసిఆర్ నాయకత్వాన్నీ ప్రజలు కోరుకుంటు న్నారనీ, కోడంగల్ ప్రజలు మరొక్కసారి కారు గుర్తుపై ఓటు వేసి, తనన భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరు తున్నారు... గతంలో కోడంగల్ ను పాలించిన ఏఒక్క నాయకుడు కూడా ప్రజ లను పట్టించు కోలేరనీ, ఐదేళ్ళకోసారి గ్రామాల్లో తిరిగి ఓట్లు వేయించుకొని నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని గుర్తు చేస్తూ, తాను ఐదేళ్ల కాలంలో, కరోణ విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రజల్లో ఉన్నాననీ, ఇక ముందు కూడా ప్రజ ల్లోనే ఉంటానని, ప్రజలకు అందుబా టులో ఉండే నాయకుడిగా తనను గెలిపించాలంటూ ప్రజల చెంతకు చేరుతున్నారు.

# గౌడ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మధు యాష్కీ గౌడ్



**రంగారెడ్డి బ్యూరో,నవంబర్ 16 (మనం న్యూస్) :** నిన్న నాపైన జరిగిన దాడిని మీరంతా చూశారు. సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిగా మన గొంతుక అసెంబ్లీలో వినిపించాల్సిన అవసరం ఉంది. ఎన్నో కుట్రలు, ఎందరో గూఢాచారులు నా చుట్టూ తిరుగుతున్నా, నేను నీతి నిజాయితీ గల వ్యక్తిని, ధర్మం నావైపు ఉన్నది. ప్రకృతి నాకు సహకరిస్తది, అంతకు మించి నాకు తోడుగా మీరంతా ఉన్నారనే కొండంత ధైర్యం ఉన్నది. కాంగ్రెస్ సునామీలో కారు కొట్టుకు పోవడం గ్యారంటీ అన్నారు ఈ కార్యక్రమంలో వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ బుడ్డ సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, కృపాకర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య తెలంగాణ బీజేపీతోనే సాధ్యం : సామ రంగారెడ్డి

**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 16 (మనం న్యూస్):** రాష్ట్రంలో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య తెలంగాణ కోసం బీజేపీని గెలిపించాలని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కోరారు. మంగళవారం చైతన్యపురి డివిజన్లో కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తాతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ..కుటుంబ పార్టీలకు భిన్నంగా సామాన్య కార్యకర్తలకు అవకాశం, సముచిత స్థానం కల్పించే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. దేశ అభ్యున్నతి, దేశ సమగ్రత కొరకు ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ఘనత ప్రధాని నరేంద్రమోడిదన్నారు. నరేంద్రమోడి నాయకత్వంలోని బీజేపీకి మద్దతు తెలిపితే దేశం మాదిరిగానే రాష్ట్రంలో కూడా అవినీతిరహిత పాలన అందుతుందన్నారు. నియోజకవర్గంలో కూడా కేంద్ర నిధులతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర నిధులతో చేపట్టిన పనులను కూడా తానే చేపట్టినట్టు ఎమ్మెల్యే సుధీర్రెడ్డి ప్రచారం చేసుకోవడం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. కేవలం ఫ్లైఓవర్లు, అండర్పాస్లను చూపించి, నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మౌలిక వసతుల కల్పనకు నోచుకోని ఎన్నో కాలనీల గురించి తన పదవీకాలంలో ఏం పనులు చేపట్టాడో సుధీర్రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చెప్పాలన్నారు. అభివృద్ధి అంటే కేవలం ఫ్లైఓవర్లు మాత్రమే కాదని, ప్రజలకు మౌలిక వసతులను కల్పించినపుడే నిజమైన అభివృద్ధి సాధించినట్లు అన్నారు. అన్ని వర్గాల సమగ్ర అభ్యున్నతి ఒక్క బీజేపీ తోనే సాధ్యమన్నారు. అనేక కాలనీల వరద ముంపు సమస్యకు ఎమ్మెల్యే సుధీర్రెడ్డి చెరువుల కబ్జానే ప్రధాన కారణమని, తాను చెరువులను కబ్జా చేయలేదని చెప్పే ధైర్యం సుధీర్రెడ్డికి లేదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్రెడ్డి, అతని అనుచరులు, బీఆర్ఎస్ కార్యకర్తల ఆగడాలు శృతి మించిపోయాయన్నారు. ఎమ్మెల్యే అరాచకాల నుంచి విముక్తి పొందడం కొరకు నియోజకవర్గ ప్రజలు నవంబర్ 30 కొరకు ఎదురు చూస్తున్నారన్నారు. నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు పంగనామాలు పెట్టి, తానేదో అభివృద్ధి కొరకు అధికార పార్టీలో చేరినట్లు సుధీర్రెడ్డి ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్నాడన్నారు. సుధీర్రెడ్డిని కనుక ఒకవేళ మళ్లీ గెలిస్తే, నియోజకవర్గంలో మిగిలిన ఖాళీ స్థలాలను కూడా స్వాహా చేస్తాడన్నారు. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన సుధీర్రెడ్డి ప్రజాతీర్పును అపహాస్యం చేశాడని, ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థికి నియోజకవర్గ ఎల్లలు కూడా తెలియవన్నారు. రాహుల్గాంధీ సెలవు పెట్టి ఇటలీలో విహార యాత్రలు చేసినట్లు, మధుయాస్కి కూడా అమెరికా, ఢిల్లీ యాత్రల్లో ఉంటాడు తప్ప నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండన్నారు. గత 16 సంవత్సరాలుగా ఎలాంటి పదవి



లేకున్నా నిత్యం నియోజకవర్గ ప్రజలతోనే ఉంటున్న తనను ఈసారి ఆశీర్వదించి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని సామ రంగారెడ్డి కోరారు.

**జీహెచ్ఎంసీ ఫలితాలు పునరావృతం : రంగా నర్సింహగుప్త**

కార్పొరేటర్ రంగా నర్సింహగుప్త మాట్లాడుతూ..అందరికీ తలలో నాలుకలా ఉండే సామ రంగారెడ్డిని గెలిపిస్తే, నియోజకవర్గం అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నారు. బీజేపీ గెలుపు కొరకు అన్ని వర్గాల ప్రజలు స్లీపర్ సెల్గా పని చేస్తున్నారన్నారు. జీహెచ్ఎంసీ ఫలితాలను పునరావృతం చేసి సామ రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి చైతన్యపురి డివిజన్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు వినోద్కుమార్ యాదవ్, రుద్రారపు శంకర్, కృష్ణ ప్రకాష్, పర్ల శివ నవీన్కుమార్ యాదవ్, శ్రీనివాస్ కృష్ణ, అంజి బాబు, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

**ప్రచారంలో దూకుడు పెంచిన బీజేపీ**

ఎన్నికల ప్రచారంలో బీజేపీ రోజు రోజుకూ దూకుడును పెంచుతుంది. ఎమ్మెల్యే సుధీర్రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేసిన మోసాన్ని గల్లీ గల్లీలో వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. కాలనీ మీటింగులు, అపార్ట్మెంట్ మీటింగులు, కార్నర్ మీటింగులు, పాదయాత్రలతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాం చేస్తోంది. ప్రజల నుంచి కూడా అదే మోతాదులో ఆదరణ లభిస్తోంది.

**మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు గెలుపు కొరకు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న అంబేద్కర్ నగర్ జిల్లెల గూడ (బూత్ నెంబర్ 150) బిజెపి కార్యకర్తలు**

– రంగారెడ్డి బ్యూరో నవంబర్ 16 (మనం న్యూస్)



## ప్రచారం మొదలుపెట్టిన స్వతంత్ర అభ్యర్థి కూర వెంకటయ్య ముదిరాజ్



**కొడంగల్ నవంబర్ 16 (మనం న్యూస్):** కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కూర వెంకటయ్య ముదిరాజ్ గురువారం రోజు బొంరాస్ పేట్ మండలంలోని మదన్ పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెట్టారు. ఈసం దర్భంగా ప్రజలతో మాట్లాడుతూ, ఎన్నికల సంఘం తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.స్థానికంగా ఉన్న తనను ఆదరిం చాలని ప్రజలను కోరారు..పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి రేవంత్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పని చేయలేదని ఆయన విమర్శించారు. గత ఐదు సంవత్సరాల నుంచి నరేందర్ రెడ్డి అధికార ప్రభుత్వంలో ఉండి కూడా ప్రజల మధ్యలో ఉండి హాయ్ భాయ్ తప్ప ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఎద్దేవా చేశారు. తదనంతరం మండలంలోని మదనపల్లి, మదనపల్లి తాండ, బురాన్పూర్ తదితర తండాలలో ప్రచారం నిర్వహించారు. బ్యా ట్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన పైలెట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్ నవంబర్ 16 (మనం న్యూస్):** బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామానికి చెందిన వడ్డే హనుమంతు మరియు సంకూర్ లక్ష్మి మరణించిన వార్త ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి పాండు సౌకరి సోమశేఖర్ రెడ్డి దస్తయ్య గౌడ్ తెలపడం జరిగింది వెంటనే వారి కుటుంబానికి అంత్య క్రియలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజిలప్ప గోపాల్ భీమప్ప ప్రభాకర్ అంజిలప్ప నర్సింలు రాజు వెంకటప్ప రవి మధు తుకారం రాములు జయప్ర సాద్ పోషప్ప నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# 55 ఏండ్లు పాలించిన దరిద్రపు కాంగ్రెస్‌ను మళ్లీ నెత్తిన పెట్టుకుందామా..?

- మనం స్కీములు ఇస్తే వారు స్కాములు చేసిండ్రు..!
- ఢిల్లీ పాలకులు మనకు అవసరం లేదు
- బ్రహ్మాండమైన మన కేసీఆర్ పాలన మళ్లీ తెచ్చుకుందాం
- ఆనంద్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం
- మన వికారాబాద్‌ను మంచిగా అభివృద్ధి చేద్దాం భారీ జన సమూహంతో దద్దరిల్లిన వికారాబాద్ మర్పల్లి కేటీఆర్ రోడ్ షోలు
- వికారాబాద్‌లో విజయవంతంగా కేటీఆర్ రోడ్ షో అడుగున జన నీరాజనాలు



**వికారాబాద్, నవంబర్16(మనం ప్రతినిధి):** 55 ఏండ్లు పాలించి కరెంటు ఇవ్వని గుక్కడు నీళ్లు ఇవ్వని ఈ దరిద్రపు కాంగ్రెస్ పాలనను మళ్లీ నెత్తిన పెటు కుందామా ఢిల్లీ నాయకులకు అప్పచెప్పి ఆగమవుదామా ప్రజలు ఆలోచించండని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు వికారాబాద్ రోడ్ షోలో అశేష జన సమూహాన్ని ఉద్దేశించి మాటాడారు. గురువారం రాష్ట్ర భూగర్భ గనులు పౌర సంబంధాల శాఖ మాత్యులు పట్నం మహేందర్ రెడ్డి, ఎలక్షన్ ఇంచార్జ్, చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి వికారాబాద్ జిల్లా,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 సంవత్సరాలు అధికారమిస్తే స్కాములు చేసి గుక్కెడు తాగు నీళ్ళు ఇవ్వలేని కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ వారంటీ లేని పథకాలు చెప్పి మోసపూరిత ప్రకటనలతో మళ్లీ మనల్ని మోసం చేయడానికి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నమ్మి అధికారం ఇస్తే ఢిల్లీ నాయకుల చేతిలోకి వెళ్లి సుభిక్షంగా ఉన్న తెలంగాణ మళ్లీ ఆగమవుతుందన్నారు. బ్రహ్మాండమైన కేసీఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమాలతో దేశంలోనే అత్యున్నత స్థాయిలో ముందుకు వెళుతున్నాము అన్నారు. పక్క రాష్ట్రాల నుండి నాయకులను తెచ్చుకునే తెలివితక్కువ కాంగ్రెస్ వాళ్లకు అధికారమిస్తే నెత్తికి చేతులు కొట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. గతంలో నాయకులు గ్రామాలకు వెళితే బిందెల అడ్డంపెట్టి తంతరేమనిపించే భయం ఉండేదని బిఆర్ఎస్ పాలనలో మంచినీటి సమస్య పరిష్కరించుకున్నామన్నారు. మూడవసారి మళ్లీ బిఆర్ఎస్ గెలిస్తే కొత్త పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు తెచ్చుకుందామన్నారు. నడుస్తున్న ఎద్దునే పొడుస్తాం కానీ కూసున్న దున్నపోతుని ఏం పొడుస్తాం అలిగిన గులిగినా కారు గుర్తుకు ఓటు గుద్దుడే మళ్లీ మన బి ఆర్ ఎస్ పాలన తెచ్చుకునుడే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వికారాబాద్ ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లా చేసి, మెడికల్ కళాశాలను మంజూరు చేసి, కావలసిన అభివృద్ధి పనులు ఎలా అయితే జరుగుతున్నాయో, ఆనంద్ ను మళ్లీ గెలిపిస్తే వికారాబాద్ మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ ద్వారా మాత్రమే మన తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని , మన నాయకున్ని మూడవసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.





# యాలాల గ్రూప్ రాజకీయానికి తెరదింపిన నాయకులు

- కలిసి ప్రచారం చేసిన ఎంపిపీ మాజీ జెడ్పిటిసి



**యాలాల్, నవంబర్ 16 (మనం న్యూస్):** రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడమే మా లక్ష్యం ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ ఒకప్పుడు నువ్వంటే నువ్వు అనే నాయ కులు ఈరోజు ఇద్దరు ఒకటే కట్టడ నియమించితిరి యాలాల్ గ్రామంలో ప్రచారం చేయడంతో ప్రజల ఆశ్చర్యం గురవుతున్నారు. గ్రూప్ రాజకీయాలకు కీరఫ్ అడ్రస్ గా యాలాలు ఉండేది కానీ వీరిద్దరి మధ్య కలయిక కలవడంతో వాళ్లని నమ్ముకున్న కార్యకర్తలు అయోమయంలో పడ్డట్లు కొందరు తెలిపారు వీరికి తోడుగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాజకుమార్ మరియు అక్బర్ బాబా కలిసి యాలాల గ్రామంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గెలిపించాలని ఇంటి ంటి ప్రచార కార్యక్రమాన్ని ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వ హించారు వీరిద్దరూ కలిసి ఒకటై ఒకటి టిఆర్ఎస్ పార్టీకి బలం పుంజుకున్న ట్లయితే రాజకీయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది అందుకు నిదర్శనం ఏళ్లలో జరుగుతున్న రాజకీయ పరిణామాలే వీరిద్దరిలో ఎవరో ఒకరు పార్టీలు మారతారని కూడా మధ్యలో ప్రచారం విపరీతంగా జరిగింది కానీ ఆ ప్రచారానికి ఈరోజు తెరదింపారు ఇన్ని రోజుల వరకు ఎంపీపీ బాలేశ్వర గుప్తా ఎన్నికల ప్రచారానికి నామమాత్రంగా పాల్గొన్న పరిస్థితి ఉండేది కానీ ఈరోజు కలిసి పనిచేయడం మండలంలోని కార్యకర్తలకు నాయకులకు ఒక్కింత ఆశ్చ ర్యానికి గురి చేసింది ఆశ్చర్యానికి గురి చేసిందిపైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపిస్తే అభి వృద్ధికి అడ్డే లేకుండా లేదుబీసీ సం ఘం రాష్ట్ర నాయకులు రాజకుమార్ వికారాబాద్ జిల్లా తాండూర్ నియో జకవర్గంలో పైలెట్ రోహిత్ రెడ్డి గెలిస్తే తాం డూర్ నియోజకవర్గం అభివృద్ధికి అడ్డే లేకుండా ముందుకు దూసుకుపోతుందని ఆయన అన్నారు యలల మం డలంలో ఎంపీపీ బాలేశ్వర గుప్తా మాజీ జెడ్పిటిసి సిద్దిరాల శ్రీనివాస్ కోఆప్షన్ నెంబర్ అక్బర్ బాబాతో కలిసి యాలల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.